సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథ రామయ్య

బాల నేరస్తులకు న్యాయ సహాయం చేయాలి

● జిల్లా అదనపు సీనియర్ సివిల్ జడ్జి దశరథరామయ్య

భువనగిరి అర్బన్, జనవరి 27 : జైళ్లలో ఉన్న బాల నేరస్తులకు న్యాయ సహాయం చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, జిల్లా అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథ రామయ్య అన్నారు. శనివారం భువనగిరి సబ్ జైల్‌లో రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షుడు ఎ.జయరాజు సూచనల మేరకు రిస్టోరింగ్ యూత్ -జైళ్లలో బాల నేరస్తులను గుర్తించడం, న్యాయ సహాయం అందించడం కోసం పాన్-ఇండియా-2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జైళ్లలో జువెనైల్ ఖైదీలను గుర్తించి, వారికి కావాల్సిన న్యాయ సహాయాన్ని న్యాయవాదుల ద్వారా అందించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 27 వరకు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.జైపాల్, పారా లీగల్ వలంటీర్లు వెంకటేశం, బి.రాంబాయి, జైలు సిబ్బంది అనిల్ పాల్గొన్నారు.



చిమిర్యాలలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడుతూన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడులో లక్ష ఎకరాలకు సాగు నీరందిస్తా

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 27 : మునుగోడు నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగు నీరందించి సస్యశ్యామలం చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోతులాపురం, చిమిర్యాల, కొర్రతండాలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు ప్రాంతంలో సాగునీటి సమస్య తీర్చడానికి బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి కాలువలు తీసి శివాన్నగూడెం ప్రాజెక్ట్‌కు నీళ్లు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాచకొండ ప్రాంతంలో ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గ్రామాల్లో బెల్టు షాపులను స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీగౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దోనూరి జైపాల్‌రెడ్డి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, సర్పంచులు పొట్ట సత్యం, సుర్వి యాదయ్య, కరంటోతు శ్రీనునాయక్, కిషన్ నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏపూరి సతీశ్, మందుగుల బాలకృష్ణ, ఉప్పల లింగస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవాలి

చౌటుప్పల్, జనవరి 27 : విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లక్కారం గ్రామ పరిధిలో గల మోడల్ స్కూల్ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీఓ జగన్నాథరావు, తాసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ప్రిన్సిపాల్ దీపా పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

'మహాలక్ష్మి'ని పకడ్బందీగా అమలు చేయాలి

● హైదరాబాద్ జోన్ ఆర్టీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పురుషోత్తం

యాదగిరిగుట్ట డిపో అధికారులతో మాట్లాడుతున్న ఆర్టీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పురుషోత్తం

యాదగిరిగుట్ట, జనవరి 27 : మహాలక్ష్మి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని హైదరాబాద్ జోన్ ఆర్టీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పురుషోత్తం అన్నారు. శనివారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోను సందర్శించి పథకం అమలుతీరును పరిశీలించారు. యాదగిరిగుట్టపైకి నడుపుతున్న ఉచిత ఆర్టీసీ బస్సుల విషయంపై ఆలయ ఈఓ రామకృష్ణారావుతో చర్చించారు. కొండపై బస్టాండ్‌లో భక్తులు క్యూలైన్లలో బస్సులను ఎక్కేలా రైలింగ్‌ను ఏర్పాటు చేయాలని ఈఓకు సూచించారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవి, డిపో మేనేజర్ శ్రీనివాస్, ఇతర డిపో అధికారులు పాల్గొన్నారు.

ఎంపీడీఓను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ఎంపీడీఓకు సన్మానం

రాజాపేట, జనవరి 27 : జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌ను మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ దినకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య జీవితం స్ఫూర్తిదాయకం

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



సైదాపురంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, జనవరి27: దొడ్డి కొమురయ్య జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండలంలోని సైదాపురంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం కురుమ సంఘం భవనం, రైతు వేదికలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటికే తన మొదటి వేతనంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, సర్పంచ్ బీర్ల శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ, ఏడీఏ పద్మావతి, ఏఓ రాజేశ్ కుమార్, కౌన్సిలర్ ముక్కర్ల మల్లేశ్, గుట్ట మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

కురుమ సంఘం నాయకుల నిరసన..

సైదాపురంలో తమకు సమాచారం లేకుండానే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కురుమ సంఘం భవనాన్ని ప్రారంభించడంపై ఆ సంఘం నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్‌డీఎఫ్ నిధుల కింద మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కురుమ సంఘం భవనాన్ని మంజూరు చేశారు. పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచందర్‌రావు నిర్మాణం అసంపూర్తిగా ఉన్నదని భవన ప్రారంభాన్ని వాయిదా వేశారు. కాగా తాజాగా ప్రారంభించగా.. సుమారు 150 మంది కురుమలకు సమాచారం అందలేదు. రజక సంఘం భవనాన్ని ప్రారంభించాలని సర్పంచ్ బీర్ల శంకర్ తీర్మానం చేయగా.. రజక సంఘం నాయకులకు ఎలాంటి పిలుపు రాకపోవడంతో ప్రారంభోత్సవాన్ని ఈ నెల 30కి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందించిన వైద్యాధికారి విలియంకేరీ

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

ఆత్మకూరు(ఎం), జనవరి 27 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శనివారం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి విలియం కేరీ మాట్లాడుతూ గర్భిణులు న్యూట్రిషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సాంబులమ్మ, ఏఎన్ఎం మమత, ఆశ కార్యకర్తలు సరిత, అలివేలు, శాహిన్ పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రం అందిస్తున్న గోపి

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

● తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి

బీబీనగర్, జనవరి 27 : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి అన్నారు. శనివారం మండలంలోని రాఘవాపురం కమ్యూనిటీ భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు జూపల్లి నగేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని రజకులు ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎస్సీ రిజర్వేషన్ అంశంపై అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని, ఇప్పుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. జూపల్లి నగేశ్ మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని మహాదేవ్‌పూర్‌కు చెందిన గాండ్ల అశోక్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బీబీనగర్‌కు చెందిన గొలనుకొండ శేఖర్‌ను మండల ఇన్‌చార్జిగా నియామకపత్రాలను అందజేశారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి జూపల్లి నర్సింహులు, అంబటి చంద్రయ్య, గొట్టికొప్పుల నవీన్, సౌత్ జోన్ కన్వీనర్ గొలనుకొండ భాస్కర్, గాండ్ల బాల్ రాజ్ పాల్గొన్నారు.

భువనగిరిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎలక్షిషన్స్

ఘనంగా ఎలక్షిషన్ డే

భువనగిరి సిటీ, జనవరి 27 : పట్టణంలోని ప్రైవేట్ ఎలక్షిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎలక్షిషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కొండ మడుగు బాలరాజు, గౌరవాధ్యక్షుడు ఎట్టబోయిన శివశంకర్, కొండల్, దేవేందర్, నరేందర్, అజీమ్, దేశ్యనాయక్, శ్యామ్, నగేశ్, ఎల్లయ్య, వాసు, కిశోర్, మహేశ్, రఘు, రమేశ్, అస్లాం పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధికి సహకరించాలి

● భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

గౌస్‌కొండలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 27 : రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జగత్‌పల్లి, పెద్దగూడెం, గోస్కొండ గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, దోతిగూడెంలో యాదవ సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం భీమనపల్లిలో అనిరెడ్డి నర్సిరెడ్డి దశ దినకర్మలో పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతా మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, సర్పంచులు మన్నె పద్మారెడ్డి, ఫకీరు లావణ్యాదేవేందర్‌రెడ్డి, నోముల ఎల్లారెడ్డి, పగిళ్ల స్వప్నారాంరెడ్డి, తాసీల్దార్ వీరాభాయ్, ఎంపీడీఓ బాలశంకర్, నాయకులు తడక వెంకటేశం, పాక మల్లేశ్‌యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, భారత లవకుమార్, ఫకీరు నర్సిరెడ్డి, సామ మోహన్‌రెడ్డి, గునిగంటి రమేశ్, బండారు ప్రకాశ్‌రెడ్డి, మన్నెం వెంకట్‌రెడ్డి, ఫకీరు మల్లారెడ్డి, అనిరెడ్డి జగన్‌రెడ్డి, బాలమల్లేశ్, ముద్దం సత్యం, ముద్దం శేఖర్, మల్లేశ్, శ్రీశైలం, కిరణ్, కిష్టయ్య, సత్తయ్య, హరీశ్ పాల్గొన్నారు.

పల్లెర్ల పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతున్న సర్పంచ్ నర్సింహారెడ్డి

పల్లె ప్రగతితో గ్రామాల అభివృద్ధి

● పల్లెర్ల సర్పంచ్ నర్సింహారెడ్డి

ఆత్మకూరు(ఎం), జనవరి 27 : బీఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని పల్లెర్ల సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాయలంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ మంజూరు చేసిన సుమారు రూ.2కోట్లతో గ్రామంలో రైతు వేదిక, వైకుంఠధామం, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించినట్లు చెప్పారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఉప సర్పంచ్ స్వరూప పాల్గొన్నారు.

రామన్నపేట సీఐగా వెంకటేశ్వర్లు

సీఐ వెంకటేశ్వర్లు

రామన్నపేట, జనవరి 27 : రామన్నపేట సీఐగా ఎస్. వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇక్కడ పని చేసిన సీఐ చింతా మోతీరాం మల్కాజ్‌గిరి సీసీఎస్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

వలిగొండ ఎస్ఐగా మహేందర్‌లాల్

మహేందర్‌లాల్

వలిగొండ, జనవరి 27 : వలిగొండ ఎస్ఐగా డి.మహేందర్ లాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్ఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

రైలు నుంచి జారిపడి ఛత్తీస్‌గడ్‌వాసి మృతి

యాదగిరిగుట్ట, జనవరి 27 : మండలంలోని పెద్దకందుకూరు వద్ద శనివారం రైలు నుంచి జారిపడి ఛత్తీస్‌గడ్‌కు చెందిన వ్యక్తి మృతి చెందాడు. చత్తీస్‌గడ్‌కు చెందిన పధూమ్‌లాల్(37) సొంత గ్రామానికి వెళ్లేందుకు కాచిగూడలో రైలు ఎక్కాడు. పెద్దకందుకూరు రైల్వే గేట్ వద్దకు రాగానే ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడ్డాడు. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఆలేరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి

29న కలెక్టరేట్ ముట్టడి

భువనగిరి అర్బన్, జనవరి 27 : విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్, హాస్టల్‌లో మెస్, కాస్మోటిక్ చార్జిలను విడుదల చేయాలని ఈనెల 29న కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్, కార్యదర్శి వనం రాజు, సహాయ కార్యదర్శి కాసుల నరేశ్, ఉపాధ్యక్షులు లావుడియా రాజు, నాగరాజు పాల్గొన్నారు.

కాల్వలోకి దూసుకుపోయిన స్కూటీ

● ఒకరి మృతి.. మరొకరి తీవ్రగాయాలు

తుర్కపల్లి, జనవరి 27 : స్కూటీ అదుపు తప్పి కాళేశ్వరం కెనాల్‌లోకి దూసుకుపోవడంతో ఒకరు మృతి చెందగా.. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని ముల్కలపల్లి సమీపంలో శనివారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కపల్లికి చెందిన ఎలుగల అరవింద్(20), శేషు స్కూటీపై భువనగిరి వైపు వెళ్తున్నారు. ముల్కలపల్లి సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు స్కూటీ అదుపుతప్పి కాళేశ్వరం కాల్వలోకి దూసుకపోయింది. ఈ ఘటనలో అరవింద్ అక్కడికక్కడే మృతి చెందగా.. బింగి శేషుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స కోసం భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించి, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు. పోలీసులు అరవింద్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం భువనగిరి ఏరియా దవాఖాన తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

యాదగిరిగుట్ట, జనవరి 27 : మండలంలోని మల్లాపురంలో శనివారం అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. యాదగిరిగుట్ట పట్టణ సీఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పుచ్చుల మధు(21) వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరేసుకుని మృతి చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా.. సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గుర్తు తెలియని వ్యక్తులు తన కుమారుడిని హత్య చేసి చెట్టుకు ఉరి వేసి ఉంటారని మృతుడి తండ్రి అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కూరెళ్ల రచనలు భావితరాలకు మార్గదర్శకం

● బీజేపీ రాష్ట్ర నాయకుడు శ్యాంసుందర్‌రావు



రామన్నపేట : కూరెళ్ల విఠలాచార్యను సన్మానిస్తున్న పీవీ శ్యాంసుందర్‌రావు

రామన్నపేట, జనవరి 27 : కూరెళ్ల విఠలాచార్య రచనలు భావితరాలకు మార్గదర్శకమని బీజేపీ రాష్ట్ర నాయకుడు పీవీ శ్యాంసుందర్ రావు అన్నారు. శనివారం మండలంలోని వెల్లంకిలో గల గ్రంథాలయంలో కూరెళ్లను శాలువాతో సన్మానించారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యమే ఊపిరిగా ఐదు దశాబ్దాలుగా రచనలు చేస్తూ తన సొంత ఇంటిని రెండు లక్షల పుస్తకాలతో గ్రంథాలయంగా మార్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, నకిరేకంటి మొగలయ్య, అశోక్, మాడూరి ప్రభాకర్, కొండం ఉపేందర్, చింతల రామకృష్ణ, మైళ్ల నర్సింహ, తాటిపాముల శివకృష్ణ, ఏలూరి శ్యాం, శానగొండ మల్లికార్జున్, వల్లపు దుర్గయ్య, బాబురావు పాల్గొన్నారు.

ఆచార్య కూరెళ్లకు సన్మానం

వలిగొండ : పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కూరెళ్ల విఠలాచార్యకు మండలానికి చెందిన ప్రముఖ కవి రెబ్బ మల్లికార్జున్ శనివారం పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. పద్మశ్రీ రావడం మన ప్రాంతానికి గర్వకారణమని కొనియాడారు. కూరెళ్ల రాసిన విఠలేశ్వర శతకంపై పరిశోధన చేసి మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఫీల్ పట్టాను పొందడం, కూరెళ్ల జీవిత చరిత్రను రాయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

● మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

రాజాపేట, జనవరి 27 : బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను గడగడ పకూ తీసుకుపోయి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీటీసీ దాచేపల్లి రాజు, పార్టీ మండలాధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు అశోక్‌గౌడ్, సిద్ధేశ్వర్, లక్ష్మణ్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

సిరిపురం శివాలయం నూతన కమిటీ

రామన్నపేట, జనవరి 27 : మండలంలోని సిరిపురంలో శివాలయం కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పున్న జగన్‌మోహన్, ఉత్సవ కమిటీ చైర్మన్‌గా రాపోలు రమేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేశ్, మేక అశోక్‌రెడ్డి, రాపోలు నర్సింహ, అప్పం రామేశ్వరం, సురిగిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఈఎస్ఐ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలిగా చంద్రకళ

చంద్రకళ

భువనగిరి అర్బన్, జనవరి 27 : ఈఎస్ఐ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలిగా భువనగిరి పట్టణానికి చెందిన ఎం.చంద్రకళ నియమితులయ్యారు. శనివారం నల్లగొండ జిల్లాలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ భవనంలో నిర్వహించిన సమావేశంలో నల్లగొండ జిల్లా టీఎన్‌జీఓ అధ్యక్షుడు ఎం.శ్రవణ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఈఎస్ఐ (డిపార్ట్‌మెంట్) నాన్ గెజిటెడ్ అధికారుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ సాజిద్ హైదర్, కార్యదర్శిగా మర్రి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా డి.విష్ణువర్ధన్, టి.సుమతి, కోశాధికారిగా నీహెచ్ బాలనర్సింహ, సహాయ కార్యదర్శులుగా వి.ప్రియాంక, స్వరూపరాణి, కార్యవర్గ సభ్యులుగా పి.రమేశ్ రెడ్డి, ఎ.నాగరాణి, ఎం.చిన్నమల్లయ్య, జి.యాదగిరిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కిరణ్ కుమార్, జయరావు, మురళి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ తిరుమల్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), జనవరి 27 : మండలంలోని మొరిపిరాల ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ ఎస్ఎంసీ చైర్మన్ నల్ల కృష్ణస్వామి జ్ఞాపకార్థం శనివారం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సామ తిరుమల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు యాస పద్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీధర్, నల్ల చంద్రస్వామి పాల్గొన్నారు.